ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 128 చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, పేజీలు : 08, వెల రూ. 1/- సోమవారం - 08 - జూన్ - 2026

## విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు.. భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!



భారతీయ యువత ఎవరి మాటలకు లొంగబోదన్న నితిన్ నబిన్

యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శలు

దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న బీజేపీ చీఫ్

2లో

## భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు.. తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన



భారత్‌లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందన్న మస్క్

మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' పోస్ట్

ప్రతిస్థాపన స్థాయి 2.1 కంటే కిందకు పడిపోయిన జననాల రేటు

2లో

## ఖనిజాన్వేషణలోనూ ఏఐ... రూ.100 కోట్లతో భారత్ భారీ ముందడుగు



ఖనిజాన్వేషణ కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక కేంద్రం

బెంగళూరులో ఏర్పాటు చేయనున్న జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వినియోగం

2లో

## మోదీ ఇచ్చిన వజ్రాన్ని సొంతం చేసుకోలేకపోయిన జిల్ బైడెన్.. ఆత్మకథలో ఆసక్తికర విషయాల వెల్లడి

- ప్రధాని మోదీ బహూకరించిన ల్యాబ్-గ్రోన్ వజ్రంపై జిల్ బైడెన్ ఆసక్తి
- యూఎస్ నిబంధనల ప్రకారం వజ్రం ప్రభుత్వ సొత్తుగా గుర్తింపు
- మోదీ చెప్పిన ధర కంటే అమెరికా అధికారులు కట్టిన విలువే ఎక్కువ
- ధర భారీగా ఉండటంతో సొంతం చేసుకోలేకపోయిన మాజీ ఫస్ట్ లేడీ
- అధికారిక ఈవెంట్లలో ధరించి, వైట్ హౌస్ వీడాక తిరిగి ప్రభుత్వానికి అప్పగింత



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ గతంలో తనకు బహూకరించిన ఒక అరుదైన వజ్రాన్ని తన వద్దే ఉంచుకోవాలని అనుకున్నానని, కానీ అమెరికా ప్రభుత్వ నిబంధనలు, దాని భారీ విలువల కారణంగా చివరికి దానిని వెనక్కి ఇచ్చేయాల్సి వచ్చిందని అమెరికా మాజీ ఫస్ట్ లేడీ డాక్టర్ జిల్ బైడెన్ వెల్లడించారు. ఈ వారం మార్కెట్లోకి విడుదలైన ఆమె ఆత్మకథ 'వ్యూ ఫ్రమ్ ద ఈస్ట్ వింగ్: ఎ మెమోయిర్' పుస్తకంలో వైట్ హౌస్ జీవితం, విదేశీ పర్యటనల్లో వచ్చే బహుమతులపై ఉండే కఠినమైన నిబంధనల గురించి ఆమె పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

# ఏపీలో రేర్ ఎర్త్ హబ్.. రష్యా సంస్థతో మాస్కోలో మంత్రి లోకేష్ కీలక భేటీ

- మాస్కోలో రష్యా రేర్ ఎర్త్ సంస్థ 'గిరెడ్‌మెట్'తో మంత్రి నారా లోకేష్ భేటీ
- ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు ప్రతిపాదన
- నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ల తయారీ కేంద్రంపై చర్చలు
- భారత ఈవీ, పవన విద్యుత్ మార్కెట్లే లక్ష్యంగా ప్రాజెక్టులు
- మాస్కోలోని అణుశక్తి మ్యూజియాన్ని సందర్శించిన లోకేష్



అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రష్యాలో పర్యటిస్తున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్, మాస్కోలో కీలక సమావేశంలో పాల్గొన్నారు. రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ ఖనిజాల సంస్థ 'గిరెడ్‌మెట్ ఇనిస్టిట్యూట్' ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో లభించే భారీ ఖనిజ వనరులను ఉపయోగించుకుని, ఒక డీప్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ప్రతిపాదించారు. అలాగే, భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పవన విద్యుత్ మార్కెట్ల అవసరాలను తీర్చేందుకు గిరెడ్‌మెట్ సాంకేతికతతో నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి

# 'హైడ్రా'కు హిట్లరే స్ఫూర్తి.. సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం

- హిట్లర్ స్ఫూర్తితోనే హైడ్రా ఏజెన్సీని ఏర్పాటు చేశానన్న సీఎం రేవంత్
- బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యలు
- రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తీవ్ర ఆగ్రహం
- ఇది కాంగ్రెస్ హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వానికి నిదర్శనమన్న బీజేపీ



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో పెను దుమారం రేపుతున్నాయి. రాష్ట్రంలో ఆక్రమణల తొలగింపు, విపత్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) వ్యవస్థకు జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ స్ఫూర్తితో పేరు పెట్టానని ఆయన స్వయంగా చెప్పడమే ఈ వివాదానికి కారణమైంది. బెంగళూరులో నిన్న జరిగిన 'ది హిందూ' హడిల్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. చెరువులు, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలపై హైడ్రా ఏజెన్సీ తీసుకుంటున్న కఠిన చర్యలను సమర్థించుకుంటూ రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైడ్రా అనే పదం హిట్లర్‌కు చాలా ఇష్టమైనది. ఆయన కోర్ టీమ్‌ను హైడ్రా అని పిలిచేవారు, వారు ఎవరినైనా హతమార్చగలరు. అందుకే నేను హిట్లర్ నుంచి స్ఫూర్తి పొంది దీనికి హైడ్రా అని పేరు పెట్టాను" అని ఆయన వివరించారు. అయితే, రేవంత్ రెడ్డి వాదనలో

2లో

## అవినీతిపై సీఎం విజయ్ ఉక్కుపాదం.. టాస్మాక్ అక్రమ వసూళ్లకు తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే చెక్!



2లో

- 'టాస్మాక్'పై విజయ్ కీలక నిర్ణయం
- మద్యం అమ్మకాల్లో లీకేజీలు, అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్లను తక్షణమే అడ్డుకోవాలని ఆదేశం
- ఈ అక్రమ వసూళ్ల ద్వారా నెలకు రూ. 102 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాకు గండి

ఢిల్లీ: తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం అధినేత సి.జోసెఫ్ విజయ్ తన మార్క్ పాలనను ప్రారంభించారు. శుక్రవారం జరిగిన తన తొలి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే ప్రభుత్వ మద్యం విక్రయాల సంస్థ

## కూటమి ప్రభుత్వానికి ఏపీజేఏసీ హెచ్చరిక.. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే!



ప్రభుత్వ ఉద్యోగుల డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్

మధ్యంతర భృతి, కొత్త పీఆర్సీ అమలుపై ప్రభుత్వం స్పందించాలని సూచన

డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమానికి సిద్ధమని ఏపీ జేఏసీ హెచ్చరిక

2లో

## 'జగన్ పాలన సంక్షేమం.. చంద్రబాబు పాలన సంక్షోభం'



2లో


రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఐదేళ్లు పట్టి పీడిస్తూనే ఉంటుంది

సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ సిక్స్ మోసాలు.

కూటమి ప్రభుత్వాన్ని ముంచే ప్రభుత్వం

"చంద్రబాబు పాలనలో ఏ వర్గమూ సంతృప్తిగా లేదు

## పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం.. ఉమ్మడి నెల్లూరు జిల్లా కమిటీల రద్దు



2

అమరావతి, : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పార్టీ నాయకత్వంలో క్రమశిక్షణ లోపించడం, పార్టీ విధి విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.



VIGNAN PATRIKA APTEL/2024/89102 విజ్ఞాన్ పత్రిక తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)


# తండ్రి

బిడ్డలకు ఎప్పుడూ తండ్రి ఎప్పుడూ
ముందు చూపు కలిగిన వాడే
ప్రతి మనిషి కొన్ని అలవాట్లకు
బానిస అయినట్లు
ప్రతి మనసుకు కూడా కొందరు
మనుషులకు బానిస అవుతుంటారు
తన బిడ్డలు దూరంగా ఉన్నా
కంటికి కనిపించక పోయినా
తనతో మాట్లాడక పోయినా
ఆ మనసులోనే వేదన
చెందుతూ ఉంటాడు తండ్రి
కుటుంబ భారం మొత్తం
తన భుజాలపై మోస్తూ
బయట ఎన్ని అవమానాలు ఎదురైనా
ఇంటికి రాగానే చిరునవ్వుతో
కనిపించే నాన్న బాధ మాత్రం
ఎవ్వరికీ అర్థం కాదులే
తన కలలన్నీ వదులుకొని
పిల్లల భవిష్యత్తు కోసం
కరిపోయే ఆ మూగ వేదనకు
ప్రపంచంలో ఎవ్వరూ వెలకట్టలేరు.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385



## రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈనెల 9న నెల్లూరు జిల్లాకు రాక

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు, జూన్ 07: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈ నెల 9వ తేదీన (మంగళవారం) నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 9వ తేదీ ఉదయం 9.35 గంటలకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి, ఉదయం 10.50 గంటలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారని తెలిపారు. అనంతరం ఉదయం 11.00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, ఉదయం 11.15 గంటలకు గోలగమూడి రోడ్డులోని కనుపర్తిపాడు వద్ద ఉన్న వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12.40 గంటల వరకు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 10, 11 మరియు 12వ స్నాతకోత్సవ (కాన్వొకేషన్) కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12.50 గంటలకు వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్ నుండి బయలుదేరి, మధ్యాహ్నం 1.05 గంటలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్‌కు చేరుకుని. మధ్యాహ్నం 1.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి మధ్యాహ్నం 2.00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి మధ్యాహ్నం 2.20 గంటలకు తాజ్ తిరుపతికి చేరుకుని బస చేస్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

--//--

ణశ్రూ=ూ, ×ధ్రూ=, చీూ=

## విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి :: వై వి బి రాజేంద్ర ప్రసాద్



**విజాన్ దినపత్రిక, ఉయ్యూరు :** ఖాళీ సమయాన్ని సెల్ ఫోన్ లకు కాక పుస్తక పఠ్నానికి వినియోగించడం వల్ల సృజనాత్మకతను పెంపొందించుకోవచునని మాజీ శాసన మండలి సభ్యులు వై.వి బి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణాతరగతుల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి సెలవల్లో విద్యార్థులు ఇళ్లల్లో ఉంది ఫోన్ టీవీ చూస్తూ సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించడం వలన పిల్లలలో సృజనాత్మకత పెరుగుతుందని ,చదువుపట్ల భయాన్ని పోగొట్టి పోటీతత్వాన్ని అలవర్చుకుంటారని గ్రంథాలయం అంటే తెలియని నేటి చిన్నారులకు ఈ శిక్షణా తరగతుల వలన ప్రతి రోజు వెళ్ళి పుస్తక పఠనం వలన లోకజ్ఞానం పెరుగుతుందని అన్నారు, ఉయ్యూరు సీఐ రామారావు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు తమ జీవిత లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష్య సాధన కోసం కష్టపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధికారి బి రమణి ,గుర్రాల మధు , చిందా కుటుంబరావు ,మాజీ కౌన్సిలర్ కోరాడ వెంకట లక్ష్మి ,దండమూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## రాత్రి దొంగతనాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**విజాన్ దినపత్రిక, ఉయ్యూరు :** వేసవి నేపథ్యంలో ఉయ్యూరు పరిసర ప్రాంతాల్లో రాత్రిపూట దొంగతనాలు జరుగుతున్నాయని రాత్రిపూట పోలీస్ పహారా వ్యవస్థ కట్టుదిట్టంగా ఏర్పాటు చేయటం జరిగిందని ఉయ్యూరు టౌన్ సిఐ టీవీవీ రామారావు తెలిపారు.ఆదివారం ఆయన విలేఖరుల తో మాట్లాడుతూ ఈ సందర్భంలో అనుమానితుల కదలికలను తెలియపరచడం ద్వారా, కుటుంబమంతా ఊరికి వెళ్లే సందర్భంలో ఇంట్లో విలువైన వస్తువులు ఉంచకుండా, ఒకవేళ ఉంచితే పోలీసులకు సమాచారం ఇచ్చే విధంగాను ప్రజలు వ్యవహరించాలని అలానే నేరస్తుల కదలికలను నియంత్రించడంలో భాగంగా రాత్రి వాహన తనిఖీ ముమ్మరంగా సాగుతుందని, ఎవరి కదలికలపైన అనుమానం వచ్చిన యెడల వారిని నిర్బంధంలో తీసుకోవడంతో పాటు వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఉయ్యూరు టౌన్ సిఐ టీవీవీ రామారావు హెచ్చరించారు.

# రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈనెల 9న నెల్లూరు జిల్లాకు రాక



జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల : నెల్లూరు, జూన్ 07: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈ నెల 9వ తేదీన (మంగళవారం) నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 9వ తేదీ ఉదయం 9.35 గంటలకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి, ఉదయం 10.50 గంటలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారని తెలిపారు. అనంతరం ఉదయం 11.00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, ఉదయం 11.15 గంటలకు గోలగమూడి రోడ్డులోని కనుపర్తిపాడు వద్ద ఉన్న వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12.40 గంటల వరకు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 10, 11 మరియు 12వ స్నాతకోత్సవ (కాన్వొకేషన్) కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12.50 గంటలకు వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్ నుండి బయలుదేరి, మధ్యాహ్నం 1.05 గంటలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్‌కు చేరుకుని. మధ్యాహ్నం 1.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి మధ్యాహ్నం 2.00 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి మధ్యాహ్నం 2.20 గంటలకు తాజ్ తిరుపతికి చేరుకుని బస చేస్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

--//--

# 18 ఏళ్ల సుదీర్ఘ న్యాయ పోరాటం ఫలించింది...

కోర్టు తీర్పుతో నా ఆస్తిని నేను
స్వాధీనం చేసుకున్నాను...

**ఒంగోలు జూన్ 07 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ఒంగోలు, కర్నూలు రోడ్డులోని సర్వే నెం. 164/3 లో గల 130 గజాల స్థలానికి నేనే ఏకైక చట్టబద్ధమైన హక్కుదారుడినని, గత 18 సంవత్సరాలుగా నా ఆస్తిని ఆక్రమించుకున్న వారి కుట్రల వల్ల నా తల్లిదండ్రులు కొండలరావు మరియు సుబ్బారాజమ్మ తీవ్ర మానసిక ఆవేదనతోనే కన్నుమూశారని, ఆ బాధాకరమైన సంఘటన తర్వాత కూడా నేను వెనకడుగు వేయకుండా, ఆక్రమణదారులైన 'అసోసియేటెడ్ ఆటో సర్వీసెస్' సంస్థపై ఓ.యస్. నెం. 146/97, ఓ.యస్. నెం. 29/2010 వంటి అనేక కోర్టు కేసుల్లో చట్టబద్ధమైన తీర్పులను సాధించానని, చివరకు 2023 అక్టోబర్ 20న గౌరవనీయ హైకోర్టులో ఎస్.ఏ.నెం.1203/2013 లో గెలిచి, 2025 మే 9న



ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి ఆదేశాల మేరకు నా ఆస్తిని నాకు అప్పగించాలని స్పష్టమైన తీర్పులు పొంది, ఈరోజు ఎటువంటి స్టే ఉత్తర్వులు లేని నేపథ్యంలో చట్టాన్ని గౌరవిస్తూ ఆ ఆక్రమణదారుల వస్తువులను జాగ్రత్తగా భద్రపరిచి, ప్రతి షట్టర్‌కు తాళాలు వేసి నా ఆస్తిని నా ఆధీనంలోకి తీసుకున్నానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. కోర్టు తీర్పులన్నీ నాకు అనుకూలంగా వచ్చినప్పటికీ, గతంలో ఈ సంస్థ వారు దురుద్దేశంతో నాపై పెట్టిన ఓ.యస్.నెం. 466/2008 మరియు దావా నెం. 749/1998 వంటి కేసులు కోర్టుల ద్వారా కొట్టివేయబడిన విషయాన్ని ప్రజలందరూ గమనించాలని, 2008 నుండి ఒక్క రూపాయి కూడా అద్దె చెల్లించకుండా మరియు లీజు కాలం ముగిసినా నా ఆస్తిని వదలక, నన్ను తీవ్రమైన మానసిక క్షోభకు గురిచేసి అనారోగ్యంతో బాధపడేలా చేసిన ఆ సంస్థ వారి కుట్రలను ఎదుర్కొని, ఇప్పుడు కోర్టు ఆదేశాల మేరకు నా ఆస్తిని నేను స్వాధీనం చేసుకోవడం నా హక్కు అని, ఇప్పటికీ






సి.ఎఫ్.ఆర్. 402/2024 ప్రైవేట్ కంప్లయింట్ ఎఫ్.ఐ.ఆర్. మరియు దర్యాప్తు కోసం ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషనులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, న్యాయ వ్యవస్థపై అచంచలమైన నమ్మకంతో నా ఆస్తిని నేను తిరిగి పొందడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలియజేస్తున్నాను. ?ఈ 18 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో అలుపెరగకుండా నా ఆస్తి హక్కుల కోసం డాక్యుమెంట్లతో సహా పోరాడి, చివరకు చట్టం గెలిచిందని సంతోషిస్తున్నానని, ఈ ప్రక్రియలో నాకు అండగా నిలిచిన న్యాయ నిర్ణేతలకు, నా గోడును ప్రజలందరికీ అర్థమయ్యేలా చేరవేసిన మీడియా మిత్రులకు, నాపై నమ్మకం ఉంచిన శ్రేయోభిలాషులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఇకపై నా ఆస్తిలో ఎటువంటి అక్రమ వ్యాపారాలు జరగకుండా మరియు చట్ట వ్యతిరేక చర్యలు చోటుచేసుకోకుండా జాగ్రత్త వహిస్తానని, ఇప్పుడు నా ఆస్తిని నేను స్వతంత్రంగా అనుభవించే హక్కు పొందినందుకు నాకు ఎంతో సంతృప్తిగా ఉందని, నా ఈ న్యాయ విజయం ద్వారా అందరికీ ఒకటే చెబుతున్నాను - చట్టం ఎప్పుడూ న్యాయం వైపే నిలుస్తుందని నిరూపితమైందని సగర్వంగా ప్రకటిస్తున్నాను.?మేడిశెట్టి వెంకట సుబ్బారావు

ఒంగోలు, ప్రకాశం జిల్లా

## గ్లోబల్ సిటీ వైపు గ్రేటర్ అడుగులు..

## పేదలకు అన్యాయం జరగనివ్వం.. మూసీ కాలుష్యాన్ని వదిలిపెట్టం: సీఎం రేవంత్

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనను మరింత సులభతరం చేసేందుకు ఉప్పల్ భగాయత్ ఫేజ్-3 లోని 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.98 కోట్లతో నిర్మించనున్న నూతన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు రూ.960 కోట్లతో ఏఓసీ (ూూజ) సెంటర్‌లో ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం, రూ.416 కోట్లతో టీకేఆర్ కాలేజ్ జంక్షన్‌లో 6 వరుసల ఫ్లైఓవర్ నిర్మాణం, రూ.37.50 కోట్లతో 100 పడకల మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు.హైదరాబాద్ మహానగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో రూ.1,511 కోట్ల విలువైన భారీ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ సహా ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజల సౌకర్యార్థం కామన్ యూనిఫైడ్ బిల్లింగ్ అండ్ కలెక్షన్ సిస్టమ్ (జఖ=జు 1- ×అఱఱఖ్అజవ) 'క్యూర్-1' యాప్‌ను కూడా సీఎం ఈ సందర్భంగా ప్రారంభించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనను మరింత సులభతరం చేసేందుకు ఉప్పల్ భగాయత్ ఫేజ్-3 లోని 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.98 కోట్లతో నిర్మించనున్న నూతన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనానికి సీఎం శంకుస్థాపన చేశారు. వీటితో పాటు రూ.960 కోట్లతో ఏఓసీ (ూూజ) సెంటర్‌లో ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం, రూ.416 కోట్లతో టీకేఆర్ కాలేజ్ జంక్షన్‌లో 6 వరుసల ఫ్లైఓవర్ నిర్మాణం, రూ.37.50 కోట్లతో 100 పడకల మల్కాజిగిరి



జిల్లా ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు.నాగోల్ నుంచి గౌరెల్లి వరకు మూసీ నది ప్రక్షాళన ఫేజ్-2 పనులను రాబోయే వంద రోజుల్లోనే ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దేశంలోని సబర్మతి, యమునా, గంగా నదుల తరహాలోనే మూసీని కూడా ప్రక్షాళన చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు పడుతున్న కాలుష్య బాధలను, నల్గొండ జిల్లాపై పడుతున్న దుష్ప్రభావాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ క్రమంలో ఏ పేదవాడికీ అన్యాయం జరగనివ్వమని, ఇళ్లు కోల్పోయే బాధితులకు ప్రత్యామ్నాయ గృహ వసతితో పాటు వారి పిల్లలకు మంచి చదువులు చెప్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.ఔటర్ రింగ్ రోడ్ (ూ==) లోపల ఉన్న 2100 చదరపు కిలోమీటర్ల పరిధిని 'క్యూర్' (కోర్ అర్బన్ రీజినల్ ఎకానమీ) ప్రాంతంగా గుర్తించి, పరిపాలనా సౌలభ్యం కోసం హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి అనే మూడు కార్పొరేషన్లుగా వికేంద్రీకరించినట్లు సీఎం తెలిపారు. నగర రవాణాను మెరుగుపరిచేందుకు 122 కిలోమీటర్ల మేర మెట్రో రైలును విస్తరించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓవైసీ హాస్పిటల్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు, అలాగే ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రోను విస్తరిస్తామన్నారు. ఈ అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గతంలో తాను మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఆశించిన స్థాయిలో పనులు చేయలేకపోయానని గుర్తుచేసుకున్న సీఎం, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇచ్చే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని ప్రకటించారు. అలాగే, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారి రాజిరెడ్డి పేరు పెడతామని, చౌరస్తాలో వారి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని సీఎం రేవంత్ రెడ్డి సభలో హామీ ఇచ్చారు.

## టిడిపి కార్యకర్త ఇరిగి నరసయ్య మృతి చెందిన కుటుంబాలకు టిడిపి నేత చప్పిడి రాము ఆర్థిక సాయం



**విజ్ఞాన్ దినపత్రిక మణికుమార్, పలనాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం** : కారంపూడి శివారు లోని శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే మిరియాల గ్రామానికి చెందిన ఇరిగే నరసయ్య( 39) ఆదివారం మృతి చెందారు. అతని కుటుంబాన్ని టిడిపి నేత చప్పిడి రాము వారి మృతి దేహానికి పూల మాల వేసి సంతాపం తెలిపి పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతి చెందిన కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అండగా ఉంటారని ఈ సందర్భంగా చప్పిడి రాము వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చావా వీరాంజనేయులు, నంబూరి సైదయ్య, దొడ్డ వెంకటనారాయణ పాల్గొన్నారు.

## టౌన్ హాల్ నందు అప్పా ఇంజనీర్ వ్యవస్థాపకులు బి ఎన్ రాజును ఘనంగా సత్కరించడం



కే తా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బి.ఎన్ రాజు కు ఘనంగా సత్కారం కే తా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు టౌన్ హాల్ నందు అప్పా ఇంజనీర్ వ్యవస్థాపకులు బి ఎన్ రాజును ఘనంగా సత్కరించడం జరిగింది.కేతా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం వర్తమాన సమాజంలో ఘనంగా సంగీత విభావరి నిర్వహించారు. వర్ధమాన గాయకులు ప్రముఖ గాయకులు మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం వరకు తమ పాటలతో ప్రేక్షకులను త న్మయత్యపరిచారు. శ్రీ బాలాజీ ఆర్కెస్ట్రా సంగీత విభావరి ప్రతి ఒక్కరిని అలరించింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కేత సుబ్బారావు మాట్లాడుతూ సాహితీ సాంస్కృతిక కళా రంగాల సంక్షేమం కోసం తాను జీవితాంతం కృషి చేస్తాను అని అన్నారు. రామచంద్ర రావు. రసూల్. శ్రీలక్ష్మి. ఆనంద్. శ్రీధర్. చిరంజీవి ధ్రువకుమార్ రాజు. తదితరులు తమ పాటలు వినిపించారు. పా టల పోటీలో డాన్స్ పోటీల్లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు యానమాల నాగేశ్వరరావు. సుస్వర రాజశేఖర్.. డాన్స్ మాస్టర్ రమణయ్య. తదితరులు పాల్గొన్నారు

## నేడు రామతీర్థం బీచ్ వద్ద సామూహిక యోగాలి



జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు

నెల్లూరు, జూన్ 7 : ప్రముఖ పర్యాటక కేంద్రమైన విడవలూరు మండలం రామతీర్థం బీచ్ వద్ద సోమవారం ఉదయం 6 గంటలకు సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ 8న రామతీర్థం వద్ద, జూన్ 12న రెసిడెన్షియల్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో థీమాటిక్ యోగా కార్యక్రమాలు, జూన్ 16న రామతీర్థం బీచ్, జూన్ 17న స్వర్ణాల చెరువు వద్ద ప్రత్యేక పర్యాటక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మానసిక ఆనందానికి, శారీరక దృఢత్వానికి యోగా ఒక దివ్యౌషధమని, ప్రజలందరూ ఈ సామూహిక యోగా కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని యోగాపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

## స్వర్ణాల చెరువులో సామూహిక యోగాకు విశేష స్పందన

సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా దివ్య ఔషధం :

జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు







నెల్లూరు, జూన్ 7 : యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని చాటి చెబుతూ నిర్వహించిన సామూహిక యోగా కార్యకమానికి నెల్లూరులో విశేష స్పందన లభించింది.ఆదివారం స్వర్ణాల చెరువు ట్యాంక్‌బండ్ వద్ద ఇరుగాలమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అధిక సంఖ్యలో యోగాభ్యాసకులు పాల్గొని యోగా సాధన చేశారు.జాయింట్ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజలతో కలిసి యోగాసనాలు ఆచరించారు. స్వర్ణాల చెరువు ప్రాంతం యోగ సాధకులతో కళకళలాడింది.మనసును శరీరంతో అనుసంధానించే అద్భుత ప్రక్రియ యోగా : జేసీఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరం యోగ అని పేర్కొన్నారు. చంచలమైన మనసును ఏకాగ్రతతో శరీరంలో నిలిపి ఉంచే ప్రక్రియ యోగ అని తెలిపారు. శరీరం, మనసు ఒకే లక్ష్యంపై కేంద్రీకృతమైతే మనిషి అద్భుత విజయాలు సాధించగలడని అన్నారు.యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లా నలుమూలలకు విస్తరించేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల దినచర్యలో యోగాను భాగం చేయడమే యోగాంధ్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా అనారోగ్యాలకు దూరంగా ఉండి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ెలిపారు.యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 8న రామతీర్థం బీచ్ వద్ద, జూన్ 12న రెసిడెన్షియల్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో థీమాటిక్ యోగా, జూన్ 16న రామతీర్థం బీచ్‌లో, జూన్ 17న స్వర్ణాల చెరువు వద్ద ప్రత్యేక పర్యాటక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో భారీ స్థాయిలో సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యోగా గురువులు ముత్యాల రవీంద్ర, సలీనా పర్యవేక్షణలో యోగాభ్యాసకులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి, ఐటిడిఏ పీఓ శ్రీనివాసరావు, ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, మున్సిపల్ కార్పొరేషన్ డీడీ మాధురి, మెప్మా, డీఆర్డీఏ పీడీలు కిరణ్ కుమార్, నాగరాజకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతి వర్గాన్ని నాశనం చేస్తోన్న మోడీ ప్రభుత్వం



న్యూఢిల్లీ : సమాజంలో ప్రతి వర్గాన్ని మోడీ ప్రభుత్వం నాశనం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శనివారం తీవ్రంగా ఆరోపించారు. ప్రస్తుత జాతీయ వ్యవహారాల స్థితిపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల దీర్ఘకాలిక దృక్పథాన్ని, సమాజంలోని వివిధ వర్గాలపై వాటి ప్రభావాన్ని ఖర్గే ప్రశ్నించారు. కాగా, 'మీరు ఎలాంటి భారతదేశాన్ని కావాలనుకుంటున్నారో నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. మీరు సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి సూత్రాలను విస్మరించడం స్పష్టంగా కనిపిస్తుంది. పన్ను చెల్లింపుదారుల డబ్బుతో వివిధ పథకాలను ప్రారంభించి, ఆ పథకాల ప్రచారంతో ప్రజలను కొద్దిగా మోసం చేయవచ్చు. కానీ మీరు మహిళలు, రైతులు, పేదలు, దళితులు, ఆదివాసులు, వంచితులు, విద్యార్థుల హక్కులను దెబ్బతీసి, వారిని ఆగ్రహానికి గురిచేశారు' అని ఖర్గే గతంలో రాజ్యసభలో మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వీడియోను తాజాగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పోస్టు చేసింది.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ కీలక భేటీ



ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థిక సలహా మండలితో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం నిర్వహించారు. భారత్‌పై యుద్ధ ప్రభావం తగ్గించే చర్యలపై కసరత్తు, ప్రపంచవ్యాప్త అస్థిరతల మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధిని మరింత పెంపొందించడానికి వివిధ ఆలోచనలు, చర్యలపై చర్చలు జరిపారు. ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడంతో పాటు అంతర్జాతీయంగా వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యం పెంపుదల, వాణిజ్యానికి మరింత అనుకూల వాతావరణాన్ని కల్పించేలా సంస్కరణలను వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రపంచ ఆర్థిక ఒడిదుడుకుల సమయంలో భారత్ ఆర్థిక వృద్ధిని మరింతగా ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై వివిధ వ్యూహాలను, చర్యలను చర్చించారని వారు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ ప్రమాదకర స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. హర్ముజ్ జలసంధిలో అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ డ్రోన్ల దాడికి దిగింది. అయితే వాటిని తిప్పి కొట్టడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. అంతటితో ఆగకుండా ఇరాన్‌కు చెందిన తీర ప్రాంత రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఇప్పటికే సున్నితంగా మారిన గల్ఫ్ ప్రాంతంలో తాజా పరిణామాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. హర్ముజ్ జలసంధి వద్ద ప్రారంభమైన ఈ తాజా ప్రతిష్ఠంభన ఎటు దారి తీస్తుందనేది ఇప్పుడు ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ప్రపంచ చమురు ధరలు, అంతర్జాతీయ వాణిజ్యం, పశ్చిమాసియా భద్రతా పరిస్థితులపై కూడా ఈ ప్రభావం పడే అవకాశం ఉంది.

## అమెరికాలో అక్రమ వలసదారులు.. భారత్ కీలక ప్రకటన



ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. ఎట్టి పరిస్థితుల్లో వారు దేశంలోకి ఉండనిచ్చేది లేదంటూ ఎన్నో కఠిన నిబంధనలు తీసుకవచ్చి వారిని దేశం నుంచి బహిష్కరించారు. ఈ నేపథ్యంలోనేఅమెరికా నుంచి దేశ బహిష్కరణకు గురైన వారి వివరాలు భారత్ ప్రకటించింది. భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అమెరికా నుంచి దేశ బహిష్కరణకు గురైన వారి వివరాలు ప్రకటించారు. "2026లో ఇప్పటివరకూ 1,076 మంది బహిష్కరణకు గురయ్యారు. అదే గతేడాది మట్నుత్తంగా 3,567 మంది బహిష్కరణకు గురయ్యారు. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య తక్కువగా ఉంది. అయినప్పటికీ ఇది అధికమే" అని జైశ్వాల్ అన్నారు. దేశ బహిష్కరణకు గురైన వారిలో సరైన పత్రాలు లేకపోవడంతో పాటు వీసా ఉల్లంఘనలకు పాల్పడిన వారు ఉన్నారని పేర్కొన్నారు. అక్రమ వలసల విషయమై భారత్, అమెరికా దేశాలు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని అక్రమ వలసలను ఎలా అరికట్టాలి, అదే సమయంలో ఇది చట్టబద్ధమైన వలసలపై ప్రతికూల ప్రభావం చూపకుండా ఎలా చూసుకోవాలి అనే దానిపై ఇరుదేశాలు దృష్టి సారించాయనిపేర్కొన్నారు. కాగా ఈ వారంలోనే భారత్‌కు చెందిన సుమారు 30 మంది వ్యక్తులు వాణిజ్య ట్రక్కు డ్రైవర్లుగా పనిచేస్తూ అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు గుర్తించారు . వీరిని త్వరలోనే దేశ బహిష్కరణకు గురిచేసే అవకాశం ఉంది. ని


## సీజేపీ ధర్నాలో ఆసక్తికర డిమాండ్, విద్యామంత్రిగా ఆయన?



న్యూఢిల్లీ: ఢిల్లీ పోలీసుల అనుమతి తరువాత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ధర్నా విజయవంతంగా కొనసాగుతోంది. నీట్ పేపర్ లీక్ వివాదంపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్‌తో ఆవిర్భవించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' ఫౌండర్ అభిజీత్ దిప్కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం, విద్యా విధానంలోని లోపాల వల్ల మరణించిన విద్యార్థులకు సీజేపీ ఘన నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా మరణించిన విద్యార్థుల పేర్లను అభిజీత్ దిప్కే చదివి వినిపించారు. సామాజికకార్యకర్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ నిరసనలో వినిపించిన డిమాండ్ మరిత విశేషంగా నిలిచింది. సోనమ్ తమ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాలని విద్యార్థులు కోరారు, అయితే ఈ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించిన ఆయన తనకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని న స్పష్టం చేశారు. యువత బాధ్యత తీసుకోవాలని అభిలషించారు. రాజకీయ నాయకులు మరియు ఉన్నతాధికారుల పిల్లలు కూడా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సోనమ్ వాంగ్‌చుక్ కోరారు. తనకు నిరసనలు చేయడం ఇష్టం ఉందనీ, కానీ న్యాయం కోసం ఇలాంటి తప్పవని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో మార్పులు రావాలని కూడా ఆయన పేర్కొన్నారు. కాగా ఈ నిరసనకు నాయకత్వం వహించేందుకు 'కాక్‌రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే శనివారం ఉదయం అమెరికా నుండి ఢిల్లీకి చేరుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆత్మకథ ప్రతిని చేతిలో పట్టుకుని విమానాశ్రయం నుండి బయటకు రావడం ఆయన అభిమానులను మరింత ఉత్సాహపర్చింది.

## ఆదిలాబాద్‌లో యుద్ధవిమానాల గర్జన!

- భారీ వ్యూహాత్మక వైమానిక శిక్షణ కేంద్రం నిర్మాణం
- రన్‌వేలు, హ్యాంగర్లు, ఏప్రాన్‌లు, రక్షణ పరికరాల నిల్వ కేంద్రాలు.. వందల సంఖ్యలో క్వార్టర్లు
- పౌర విమానాశ్రయానికి అనుబంధంగా భారీ కేంద్రం నిర్మాణానికి ప్రణాళిక
- మరో 1,000 ఎకరాల అదనపు భూమి కావాలంటూ రక్షణశాఖ ప్రతిపాదన
- పరిహార ఖర్చు భరిస్తే సేకరిస్తామని తేల్చి చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం.. త్వరలో స్పష్టత




ఆదిలాబాద్‌లో యుద్ధ విమానాలు గర్జించబోతున్నాయి. పట్టణానికి ఆనుకొని కొత్తగా నిర్మించబోయే పౌర విమానాశ్రయానికి అనుబంధంగా భారీస్థాయిలో భారత వైమానిక శిక్షణ కేంద్రం ఏర్పాటు కాబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రతిపాదించిన పౌర విమానాశ్రయానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రన్‌వే కూడా ఉండనున్నందున ఇది 'జాయింట్ ఎయిర్ ఫీల్డ్'గా రూపొందనుందని తెలిసిందే. కానీ, శిక్షణ కేంద్రాన్ని సాధారణస్థాయిలో కాకుండా దేశంలోనే కీలక స్థావరంగా మార్చాలని తాజాగా భారత వైమానిక దళం నిర్ణయించింది. యుద్ధ విమానాల శిక్షణలో దీన్ని వ్యూహాత్మక కేంద్రంగా మార్చుకోవాలని ప్రణాళిక రూపొందించింది. ఇది భారీ స్థాయిలో ఉండనున్నందున, ఇక్కడ ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది సంఖ్య కూడా ఎక్కువగా ఉండబోతోంది. దీంతో వారి కుటుంబాల కోసం వందల సంఖ్యలో గృహాలను నిర్మించనున్నారు. శిక్షణ, యుద్ధ విమానాలకు రన్‌వేలు, వాటిని నిలిపేందుకు భారీ హ్యాంగర్లు, మూమెంట్ కోసం ఏప్రాన్‌లు, టాక్సీవేలు, శిక్షణ కేంద్రానికి సంబంధించిన భారీ భవనాలు, పరిపాలన కార్యాలయ భవనాలు, రక్షణ సామగ్రి నిల్వ కేంద్రాలు... వెరసి దేశంలో ప్రధాన ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రంగా మారబోతోంది.

### చిన్న స్ట్రిప్ నుంచి...

ఆదిలాబాద్ పట్టణానికి ఆనుకునే గతంలో వాయుసేన ఎయిర్‌స్ట్రిప్ ఉండేది. ఆ తర్వాత దాని కార్యకలాపాలు దాదాపు నిలిచిపోయాయి. కానీ, నిజాం కాలం నాటి ఆ ఎయిర్‌స్ట్రిప్ పరిధిలో దాదాపు 369 ఎకరాల భూమి ఇప్పటికీ ఎయిర్‌ఫోర్స్ ఆధీనంలోనే ఉంది. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో విమానాశ్రయాలను అభివృద్ధి చేసే క్రమంలో పాత ఎయిర్?రస్టిప్ స్థానంలో పౌర విమానాశ్రయాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనికి అంగీకరించిన ఎయిర్‌ఫోర్స్, రాష్ట్ర ప్రభుత్వం మరో 400 ఎకరాలు ఇస్తే ఉమ్మడి విమానాశ్రయం (పౌర విమానాశ్రయం, ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రం)గా రూపొందించేందుకు సిద్ధమైంది. వెరసి 700 ఎకరాల్లో ఎయిర్‌బస్ 380 స్థాయి పెద్ద విమానాలు దిగే 9 వేల అడుగుల పొడవైన రన్‌వేను ప్రతిపాదించారు. కానీ, తాజాగా రక్షణశాఖ ఇక్కడ భా రీ వైమానిక శిక్షణ కేంద్రాన్ని నిర్మించాలని నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వాన్ని అదనంగా మరో వేయి ఎకరాలు సేకరించి ఇవ్వాలని ప్రతిపాదించింది.

### వ్యూహాత్మక ప్రాంతం

ఆదిలాబాద్ దేశానికి రక్షణపరంగా వ్యూహాత్మక ప్రాంతంలో ఉంది. ఇది ఉత్తర--దక్షిణ భారత దేశాల జంక్షన్‌గా ఉంటుంది తీర ప్రాంతాలకు దూరంగా అటవీ ప్రాంతాల మధ్యన ఉన్నందున దీన్ని రక్షిత ప్రాంతంగా భారత వాయుసేన భావిస్తోంది. దీంతో ఇక్కడ పూర్తిస్థాయి ఎయిర్‌ఫోర్స్ ఫ్లయింగ్ ట్రైనింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం దుండిగల్, హకీంపేటల్లోని శిక్షణ కేంద్రాల కంటే ఇది భిన్నంగా ఉండనుందని సమాచారం.

### నిర్మాణాలు

ఈ శిక్షణ కేంద్రంలో భాగంగా యుద్ధ విమానాలు దిగడానికి భారీ రన్‌వే, విమాన రక్షణ కేంద్రం, పైలట్లకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు, కంట్రోల్ రూమ్‌లతోపాటు రక్షణ సిబ్బంది నివాసానికి ఒక పెద్ద టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

### ట్రైనింగ్ అకాడమీ-హ్యాంగర్లు

ఫైటర్ జెట్స్, హెలికాప్టర్ల నిర్వహణకు భారీ హ్యాంగర్లు, అత్యాధునిక రక్షణ సామగ్రి నిల్వ కేంద్రాలు నిర్మిస్తారు. రన్‌వేకు చేరువలో ఒకేసారి ఎక్కువ సంఖ్యలో వాయుసేన విమానాలు నిలిపేందుకు ఏప్రాన్, రన్‌వేకు అనుసంధానమయ్యే టాక్సీవేలను నిర్మిస్తారు. ఇవి సాధారణ విమానాశ్రయం తరహాలో ఎక్కువ సంఖ్యలో ఉంటాయని సమాచారం.

### భూమి కావాలంటే పరిహారం ఖర్చు చెల్లించాల్సిందే...

ప్రస్తుతం రక్షణశాఖ ఆధీనంలో 369.45 ఎకరాలు ఉండగా, మరో నాలుగొందల ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. తాజా ప్రతిపాదన ప్రకారం మరో వేయి ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఇందుకు భారీగా పరిహారం చెల్లించాల్సి ఉన్నందున, దాన్ని కేంద్రమే భరించాలని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. దీనిపై త్వరలో స్పష్టత రానుంది. ఆదిలాబాద్‌లో డీఫంక్ట్ అయిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధీనంలోని భూములను దీనికి వినియోగించాలని భావిస్తున్నారు. ఫలితంగా పరిహా ర ఖర్చు తగ్గుతుందని పేర్కొంటున్నారు. దీంతోపాటు నిషానీ ఘాట్, సమీపంలోని రెండు గ్రామాల భూములను సేకరించే అంశాన్ని ప్రత్యామ్నాయంగా చూస్తున్నా రు. ఇప్పటికే రక్షణశాఖ ఈ విమానాశ్రయ పూర్తిస్థాయి మాస్టర్ ప్లాన్‌ను ఆమోదించాల్సి ఉంది. మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిన తర్వాత నిర్మాణ ప్రక్రియ ప్రారంభించాలన్నది ప్రస్తుత ప్రణాళిక. శంకుస్థాపన జరిగిన మూడేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నది ఆలోచన.

## అందరూ ప్రేమకథే చూశారు.. అసలు కథ వేరే ఉంది!



భారత సైన్యానికి చెందిన కెప్టెన్ భరత్ భరద్వాజ్ తన కాబోయే భార్య ఆరోషికి యూనిఫామ్‌లో.. అదీ ఆర్మీ హెలికాప్టర్‌లో ప్రపోజ్ చేసిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. విధుల్లో ఉండగా ఇవేం పనులంటూ ఆర్మీ అధికారులతో సహా కొందరు దీనిని ఖండించారు. మాజీల్లో కొందరు మాత్రం 'ఈ వయసులో కాకపోతే ఇంకెప్పుడు చేస్తారు?' భరద్వాజ్‌కు సపోర్ట్ చేశారు. అయితే ఆ రొమాంటిక్ దృశ్యం వెనుక.. అత్యంత కీలకమైన ఓ అంశాన్ని మాత్రం ఎవరూ పట్టించుకోకపోవడం ఇప్పుడు ఆసక్తికర చర్చకు దారి తీసింది. కెప్టెన్ భరత్ భరద్వాజ్ భారత సైన్యంలో యంగ్ ఆర్మీ ఏవియేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న అధికారి. ఇటీవలే హెలికాప్టర్ పైలట్‌గా శిక్షణ పూర్తి చేసి యూనిఫామ్‌లో ఫ్రంట్‌లైన్ సర్వీస్‌కు సిద్ధమయ్యాడు. అతని కాబోయే భార్య ఆరోషి, సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన యువతి. ఇద్దరూ గత కొంతకాలంగా ప్రేమలో ఉండగా, అధికారిక శిక్షణ పూర్తి అయిన సందర్భంలో భరద్వాజ్ చేసిన ఈ ప్రత్యేక ప్రపోజల్ క్షణాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. యువ వయసులో ఉన్న ఈ జంటకు సంబంధించిన ఈ రొమాంటిక్ ఘటన ఒకవైపు చర్చనీయాంశంగా మారితే, మరోవైపు యూనిఫామ్‌లో వ్యక్తిగత జీవితం ఎంతవరకు సమంజసం అన్న డిబేట్‌కు కూడా దారితీసింది. భరద్వాజ్ ప్రపోజల్ కోసం ఉపయోగించిన హెలికాప్టర్ 'చీతా'. గత 50 ఏళ్లుగా భారత సైన్యం దాని మీదే ఆధారపడి ఉంటోంది. ఫ్రాన్స్‌కు చెందిన ఏరోస్పటియల్ సంస్థ డిజైన్ చేసిన ఈ హెలికాప్టర్‌ను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) 1970ల నుంచి భారత్‌లో తయారు చేస్తోంది. సియాచిన్ వంటి అత్యంత ఎత్తైన, క్లిష్టమైన ప్రాంతాల్లో సైనిక రవాణా, గాయపడిన వారిని తరలించడం, సరఫరాలు అందించడం వంటి కీలక బాధ్యతలను ఇది నిర్వర్తిస్తోంది. కానీ దీని భద్రతపై చాలా కాలంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 1974 నుంచి 2022 మధ్య కాలంలో చీతా హెలికాప్టర్లు 60కి పైగా ప్రమాదాలకు గురయ్యాయి. ఈ ఘటనల్లో పలువురు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. మొన్న.. మే 20న లడఖ్‌లోని టాంగ్‌స్టే ప్రాంతంలో మరో చీతా హెలికాప్టర్ కుప్పకూలింది. ఇందులో ఉన్న ముగ్గురు సైనిక అధికారులు ప్రాణాపాయం నుంచి బయటపడినా.. ఇప్పుడు ఈ ప్రేమకథ పుణ్యమాని ప్రమాదాల పరంపరను మరోసారి కొందరు చర్చకు తీసుకొచ్చారు.

### రీల్ కాదు రియల్..! ఆర్మీ ఆఫీసర్ ప్రపోజ్ కి ఫిదా

అలాగని చీతా మాత్రమే కాదు, దాని సోదర మోడల్ 'చేతక్' హెలికాప్టర్ కూడా ప్రమాదాల పరంగా చెడు రికార్డే కలిగి ఉంది. ఆర్మీ వైవ్స్ అజిటేషన్ గ్రూప్ వివరాల ప్రకారం, గత కొన్ని దశాబ్దాల్లో చీతా-చేతక్ హెలికాప్టర్లకు సంబంధించిన దాదాపు 191 ప్రమాదాల్లో 294 మంది పైలట్లు మరణించారు. ఈ కారణంగానే వీటిని కొందరు "ఫ్లయింగ్ కాఫిన్స్" (ఎగిరే శవపేటికలు)గా కూడా అభివర్ణించారు. వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనే ఆధునిక సాంకేతికత, నావిగేషన్ వ్యవస్థలు లేకపోవడం వల్లే అనేక ప్రమాదాలు జరిగాయని మాజీ వైమానిక దళ అధికారి ఎయిర్ మార్షల్ జీఎస్ బేడీ అభిప్రాయపడ్డారు. దీంతో 2027 నుంచి చీతా, చేతక్ హెలికాప్టర్లను దశలవారీగా సేవల నుంచి తప్పించాలని సైన్యం, వైమానిక దళం నిర్ణయించాయి. వాటి స్థానంలో స్వదేశీంగా అభివృద్ధి చేసిన హెచ్ఏఎల్ లైట్ యుటిలిటీ హెలికాప్టర్ (ఎల్‌యూహెచ్)ను తీసుకురావాలని ప్రణాళిక రూపొందించినా, సర్టిఫికేషన్ వివాదాలు, సాంకేతిక అడ్డంకుల కారణంగా ఆ ప్రాజెక్టు ప్రస్తుతం నిలిచిపోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఒకవైపు వైరల్ ప్రపోజల్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైతే.. మరోవైపు అదే హెలికాప్టర్‌లో ఎన్నో ప్రాణాలు కోల్పోయిన సైనిక కుటుంబాలు మాత్రం ఆధునిక ప్రత్యామ్నాయాల కోసం ఇంకా ఎదురుచూస్తున్నాయి. సియాచిన్ నుంచి లడఖ్ వరకు ఎన్నో విజయవంతమైన మిషన్లకు చీతా సాక్ష్యమైనా, దాని వయసు మీద పడడం, ప్రమాదాల చరిత్ర ఇప్పుడు భారత సైన్యానికి పెద్ద సవాలుగా మారింది.

## చైనా దాచిన నిజాలు.. 37 ఏళ్ల తర్వాత వెలుగులోకి!



ప్రజాస్వామ్యం కోసం వీధుల్లోకి వచ్చిన వేలాది మంది యువత.. ట్యాంకులతో వారిపై విరుచుకుపడిన సైన్యం.. ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన 1989 టియాననమెన్ స్క్వేర్ మారణకాండ ఇప్పటికీ చైనా చరిత్రలో చెరగని మచ్చగానే మిగిలింది. ఈ ఘటనకు 37 ఏళ్లు పూర్తైన సందర్భంగా నాటి ఉద్యమానికి సంబంధించిన మరికొన్ని అరుదైన చిత్రాలు వెలుగులోకి రావడంతో ప్రపంచ దృష్టి మరోసారి ఆ రక్తచరిత్రపైకి మళ్లింది. ప్రపంచ చరిత్రలో ఇప్పటికీ అనేక ప్రశ్నలకు సమాధానాలు దొరకని ఘటనల్లో టియాననమెన్ స్క్వేర్ మారణకాండ ఒకటి. ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛ కోసం వేలాది మంది విద్యార్థులు, యువకులు వీధుల్లోకి రావడం.. ఆ ఉద్యమాన్ని చైనా ప్రభుత్వం ట్యాంకులు, సైన్యంతో అణచివేయడం.. వందల మంది, మరికొందరి అంచనాల ప్రకారం వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం.. ఇవన్నీ చైనా చరిత్రలో చెరగని మచ్చగా మిగిలిపోయాయి. 1980ల చివర్లో చైనా వేగంగా ఆర్థిక సంస్కరణల దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, రాజకీయ స్వేచ్ఛలు మాత్రం కఠిన నియంత్రణలోనే ఉండేవి. అవినీతి పెరుగుతోందన్న విమర్శలు, భావ ప్రకటన స్వేచ్ఛపై ఆంక్షలు, ప్రజాస్వామ్య సంస్కరణలపై యువతలో పెరుగుతున్న ఆకాంక్షలు దేశవ్యాప్తంగా అసంతృప్తికి దారితీశాయి. ఈ నేపథ్యంలో చైనా కమ్యూనిస్టు పార్టీకి చెందిన సంస్కరణవాది నేత హు యాబాంగ్ మరణం ఉద్యమానికి నాంది పలికింది. హు యాబాంగ్‌ను విద్యార్థులు, మేధావులు మార్పుకు ప్రతీకగా భావించేవారు. ఆయన మరణం తర్వాత 1989 ఏప్రిల్‌లో వేలాది మంది విద్యార్థులు బీజింగ్‌లోని టియాననమెన్ స్క్వేర్‌కు చేరుకున్నారు. మొదట ఇది కేవలం సంతాప సభగానే ప్రారంభమైనప్పటికీ, క్రమంగా అవినీతి వ్యతిరేక పోరాటం, ప్రజాస్వామ్య సంస్కరణలు, భావ ప్రకటన స్వేచ్ఛ కోసం భారీ ఉద్యమంగా రూపాంతరం చెందింది. రోజులు గడిచేకొద్దీ నిరసనల తీవ్రత పెరిగింది. విద్యార్థులతో పాటు కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, సాధారణ పౌరులు కూడా ఉద్యమంలో చేరారు. లక్షలాది మంది స్క్వేర్‌లో గుమికూడడంతో బీజింగ్ అంతర్జాతీయ మీడియా దృష్టిలోకి వచ్చింది. ఒక దశలో ఈ ఉద్యమం చైనా కమ్యూనిస్టు పాలనకే సవాలుగా మారిందన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమయ్యాయి. పరిస్థితి అదుపు తప్పుతోందని భావించిన ప్రభుత్వం మే నెలలో మార్షల్ లా ప్రకటించింది. ఆ తర్వాత ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. జూన్ 3 రాత్రి నుంచి జూన్ 4 తెల్లవారుజామున వరకు సైన్యం ట్యాంకులు, సాయుధ బలగాలతో బీజింగ్‌లోకి ప్రవేశించి నిరసనలను అణచివేసింది.

ఆ రాత్రి ఏం జరిగిందన్నది ఇప్పటికీ పూర్తిగా స్పష్టంగా లేకపోయినా, ప్రత్యక్ష సాక్షులు మరియు అంతర్జాతీయ మీడియా నివేదికలు వందల నుంచి వేల మంది వరకు ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని సూచిస్తున్నాయి. చైనా ప్రభుత్వం మాత్రం అధికారిక మరణాల సంఖ్యను ఇప్పటికీ వెల్లడించలేదు. ఈ ఘటనలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దృశ్యం "ట్యాంక్ మ్యాన్". ట్యాంకుల వరుస ముందు ఒంటరిగా నిలబడి వాటిని అడ్డుకున్న ఆ వ్యక్తి ఎవరో ఇప్పటికీ తెలియదు. కానీ ఆ చిత్రం ప్రభుత్వ శక్తికి ఎదురుగా వ్యక్తి ధైర్యానికి ప్రతీకగా చరిత్రలో నిలిచిపోయింది. ఇప్పుడు 37 ఏళ్ల తర్వాత వెలుగులోకి వచ్చిన కొత్త చిత్రాలు ఆ రోజుల్లోని ఉద్రిక్త వాతావరణాన్ని మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. స్క్వేర్‌లో గుమికూడిన విద్యార్థులు, తాత్కాలిక శిబిరాలు, ప్రజల రద్దీ, సైనిక కదలికలు, ఆందోళనల మధ్య నెలకొన్న ఉద్విగ్న పరిస్థితులు ఈ ఫొటోల ద్వారా మరోసారి ప్రపంచం ముందు ప్రత్యక్షమవుతున్నాయి. చరిత్రలో నమోదు కాని కొన్ని క్షణాలను కూడా ఇవి వెలుగులోకి తీసుకొస్తున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. టియాననమెన్ ఘటనలో కీలక పాత్ర పోషించిన హు యాబాంగ్ చైనా కమ్యూనిస్టు పార్టీలో సంస్కరణవాది నేతగా గుర్తింపు పొందారు. సాంస్కృతిక విప్లవ సమయంలో అన్యాయానికి గురైన వారికి పునరావాసం కల్పించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఆయనను ప్రజల్లో మరింత గౌరవనీయుడిగా మార్చాయి. 1987లో ఆయన పదవి నుంచి తప్పించబడ్డారు. 1989 ఏప్రిల్‌లో ఆయన మరణించడంతో విద్యార్థులు నివాళుల కోసం స్క్వేర్‌కు చేరుకోవడం చివరికి పెద్ద ఉద్యమంగా మారింది. ఈ ఘటనపై చైనాలో ఇప్పటికీ బహిరంగ చర్చలు పరిమితంగానే ఉన్నాయి. పాఠ్యపుస్తకాలు, మీడియా, సోషల్ మీడియా వేదికలపై కఠిన నియంత్రణ కొనసాగుతోంది. అయినప్పటికీ విదేశాల్లోని చరిత్రకారులు, మానవ హక్కుల సంస్థలు ప్రతి సంవత్సరం ఈ సంఘటనను గుర్తు చేస్తూనే ఉన్నాయి. అణచివేత వల్ల ఈ ఉద్యమం లక్ష్యాన్ని సాధించకపోయినా, ప్రజాస్వామ్యం, పౌర హక్కులు, భావ ప్రకటన స్వేచ్ఛపై ప్రపంచవ్యాప్తంగా జరిగిన చర్చల్లో అది ఒక శాశ్వత గుర్తుగా మిగిలిపోయింది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన ఈ కొత్త చిత్రాలు ఆ పోరాటంలో నిలిచిన వేలాది యువత ఆశలు, భయాలు, ధైర్యానికి మరోసారి సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,